బీఆర్‌ఎస్ హయాంలో బీసీలకు పెద్దపీట



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

ఎమ్మెల్యే మల్లారెడ్డి

ఘట్‌కేసర్: గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో బీసీల అభివృద్ధికి పెద్దపీట వేశామని, ప్రస్తుతం చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా జనాభాలో 50 శాతం పైగా ఉన్న బీసీలకు న్యాయం జరుగుతుందని అనుకుంటున్నానని ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుబుంబ సర్వేను మున్సిపల్ చైర్‌పర్సన్ పావనీజంగయ్య, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్‌యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సర్వే ద్వారా వజ్రేశ్‌యాదవ్ లాంటి నాయకులు ఎమ్మెల్యే, మంత్రులు అవుతారని, వారు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు.

◆ మున్సిపల్ చైర్‌పర్సన్ పావనీజంగయ్య, టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్‌యాదవ్ మాట్లాడుతూ.. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు కులగణన చేపడుతున్నట్లు వివరించారు. కులగణన ద్వారా సంక్షేమ పథకాలు పోతాయని ప్రతిపక్ష నాయకులు అంటున్నారని, సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్, ఎంపీడీఓ గీతారెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ముత్యాలు, రాధాకృష్ణ, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొండల్‌రెడ్డి, కౌన్సిలర్లు వెంకటరెడ్డి, సంగీత, ఆంజనేయులుగౌడ్, అనురాధా, నాగజ్యోతి, శశికళ, మల్లేష్, పద్మారావు, జహంగీర్, రవీందర్ పలు పార్టీలు నేతలు పాల్గొన్నారు.

సివిల్స్ సాధనపై అవగాహన



సదస్సు ప్రారంభిస్తున్న కృష్ణ ప్రదీప్, కళాశాల డైరెక్టర్ జంగారెడ్డి

మేడ్చల్‌రూరల్: సివిల్స్ సాధనలో తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు ముందంజలో ఉన్నారని, 21 సెంచరీ ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపక చైర్మన్ కృష్ణప్రదీప్ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి కండ్లకోయలోని సీఎంఆర్ ఆడిటోరియంలో సీఎంఆర్‌ఐటీ కళాశాల విద్యార్థులకు సివిల్స్‌సాధనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును కళాశాల డైరెక్టర్ జంగారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. యూపీఎస్సీ సాధించి ప్రభుత్వ సర్వీసుల్లోకి రావాలనే కోరిక చాలామందిలో ఉందని, సరైన మార్గదర్శకత్వం దొరకడం లేదన్నారు. డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు సరైన మార్గదర్శకత్వంలో ప్రణాళికాబద్ధంగా కృషిచేస్తే ఒకసారికే సివిల్స్ సాధించవచ్చన్నారు. ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ భవానీశంకర్, కళాశాల డైరెక్టర్ జంగారెడ్డి, ప్రిన్సిపాల్ మధుసూదన్‌రావు, గిరిప్రకాష్, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో బయోమెట్రిక్



- డిసెంబర్ నుంచి వేలి ముద్రతతో హాజరు నమోదు
- వివిధ శాఖల్లో 400 మంది అధికారులు, ఉద్యోగులు

సాక్షి,సిటీబ్యూరో: మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం(కలెక్టరేట్)లో బయోమెట్రిక్ విధానం అమల్లోకి రానుంది. ఈ నెలాఖరు కల్లా కలెక్టరేట్‌లో ఒక అంతస్తుకు రెండు చొప్పున గ్రౌండ్ ఫ్లోర్‌తో కలిపి మొత్తంగా 6 బయోమెట్రిక్ యంత్రాలను అమర్చేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. డిసెంబర్ నుంచి బయోమెట్రిక్ పద్ధతిని అమల్లోకి తీసుకురావడం ద్వారా కలెక్టరేట్‌లోని వివిధ శాఖలు ,విభాగాల అధికారులు ,ఉద్యోగులు,సిబ్బంది హాజరు నమోదయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు.

4 నెలల క్రితమే..

గత 4 నెలల క్రితమే కలెక్టరేట్‌లో బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టాలని భావించినప్పటికీ, కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఆలస్యమైంది. ఎట్టకేలకు డిసెంబర్ నుంచి అమల్లోకి తీసుకొస్తున్నారు. జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశాల మేరకు సంబంధిత శాఖ అధికారులు ,ఉద్యోగులు బయోమెట్రిక్ పద్ధతి అమల్లో భాగంగా చేపట్టాల్సిన చర్యలు,విధివిధానాలపై ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. బయోమెట్రిక్ విధానం ద్వారా ఉద్యోగుల హాజరు శాతాన్ని మెరుగు పరచటంతో పాటు విధుల నిర్వహణలో పారదర్శకతను పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

◆ రోజూ ఉదయం 10.30 గంటలకు కార్యాలయానికి చేరుకోవాల్సి ఉంటోంది. సాయంత్రం 5 గంటల వరకు విధులకు హాజరు కావాలి.

◆ నగర శివారు తూముకుంట మన్సిపాలిటీలోని అంతాయిపల్లిలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం జీప్లస్ టూ అంతస్తులలో 86 గదుల్లో కొనసాగుతోంది.

◆ జిల్లా కలెక్టర్‌తో సహా ఇద్దరు జిల్లా అదనపు కలెక్టర్లు, డీఆర్‌డీఓ, వివిధశాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, పర్మనెంట్, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది మొత్తం కలిపి దాదాపు 400 మంది పనిచేస్తున్నారు. డిసెంబర్ నుంచి వీరి హాజరు నమోదు బయోమెట్రిక్ యంత్రంలో రికార్డు కానుంది.

ఉద్యోగుల పూర్తి వివరాలు..

కలెక్టరేట్‌లో వివిధ జిల్లా శాఖల్లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది వివరాలను బయోమెట్రిక్ మిషన్లలో నమోదు చేశారు. దీంతో ఉద్యోగులు రోజూ బయోమెట్రిక్ యంత్రంలో తమ వేలిముద్రతో హాజరు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో ఆలస్యం నెపంతో అటు నుంచి అటుగా ఇళ్లకు వెళ్లిపోతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే జిల్లా అధికార యంత్రాంగం బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు తెలుస్తోంది.

కలెక్టరేట్ బయటి శాఖలివే..

కలెక్టరేట్ వెలుపల మేడ్చల్, మల్కాజిగిరి ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయాలు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కార్యాలయం, జిల్లా రిజిస్ట్రార్, జిల్లా అటవీశాఖ, జిల్లా రవాణాశాఖ కార్యాలయాలు ఉన్నాయి.

భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలి



సాక్ నూతన కమిటీతో కళాశాల కార్యదర్శి, ప్రిన్సిపాల్

మేడ్చల్‌రూరల్: విద్యార్థులు ఉన్నత భావాలను అలవర్చుకుని భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలని నర్సింహ్మారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల కార్యదర్శి త్రిశూల్‌రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని నర్సింహ్మారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో నూతన స్టూడెంట్స్ ఆక్టివిటీ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. కళాశాల కార్యదర్శి పూర్వ సాక్ కమిటీ సభ్యులను సత్కరించి అభినందించారు. ఆయన మాట్లాడుతూ.. సాక్ కమిటీలో ఐదు రకాల క్లబ్స్ ఉన్నాయని, వాటి ద్వారా పలు రకాల కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. అన్ని నైపుణ్యాలు పెంపొందించుకుని ఉన్నత శిఖరాలు అదిరోహించాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ లోకనాథం, సాక్ కో- ఆర్డినేటర్ పురుషోత్తం ప్రసాద్, స్టూడెంట్స్ ఎఫైర్స్ డీన్ వెంకటరావు, డీన్ మురళి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్ని డివిజన్ల సమగ్ర అభివృద్ధే ధ్యేయం

మల్లాపూర్: నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల సమగ్ర అభివృద్ధే ధ్యేయమని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మల్లాపూర్ బాబానగర్‌లో రూ.22 లక్షలతో చేపట్టనున్న డ్రైనేజీ పనులకు కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. డీజీఎం సతీష్, మేనేజర్ సిరాజుద్దీన్, స్థానిక కాలనీవాసులు సూర్యం శివ, శైలేష్‌రెడ్డి, యాదయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బాబానగర్‌లో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం

మేడ్చల్ జోన్ పరిధిలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది ప్రారంభించారు. బుధవారం ఇంటింటికి వెళ్లి వివరాలను సేకరించారు. సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను నాయకులు కాలనీలు, బస్తీల్లో పర్యటించి కుటుంబ వివరాల అనంతరం స్టిక్కర్లు అతికించారు. రాష్ట్రంలో అన్ని కులాల వారి అభ్యున్నతికి కులగణన ఎంతో ఉపయోగపడుతుందని పలువురు నేతలు అభిప్రాయపడ్డారు.

– మేడ్చల్ జోన్ బృందం.



అన్నానగర్‌లో సర్వే ప్రారంభించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



సర్వేను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ దీపికారెడ్డి



ప్రారంభిస్తున్న మున్సిపల్ పాలకవర్గం

పారదర్శకంగా నిర్వహించాలి: ఎమ్మెల్యే మల్లారెడ్డి

కీసర: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) సర్వే కార్యక్రమాన్ని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఇళ్లకు సర్వే స్టిక్కరింగ్ ఎమ్మెల్యే స్వయంగా అతికించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.



నాగారంలో సర్వే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి



సమగ్ర సర్వేలో వజ్రేష్‌యాదవ్, ఏఎంసీ చైర్మన్ నర్సింహులుయాదవ్



జవహర్‌నగర్‌లో స్టిక్కర్ అతికిస్తున్న మేయర్ శాంతి

రైతులకు అందుబాటులో ఎరువులు

శామీర్‌పేట్: ప్రభుత్వం ఏర్పాటు చేసిన దుకాణాల్లోనే రైతులు ఎరువులు కొనుగోలు చేయాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి అన్నారు. రైతుసేవా సహకర సంఘం ఆధ్వర్యంలో శామీర్‌పేట మండలం, అలియాబాద్ గ్రామంలో ఏర్పాటు చేసిన సొసైటీ ఫర్టిలైజర్ షాపు బుధవారం ఏఎంసీ చైర్మెన్ నర్సింహులుయాదవ్‌తో కలిసి ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్‌యాదవ్, సొసైటీ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పలువురు స్థానిక నేతలు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ పరుశురాం

ఘట్‌కేసర్: ఆలయాలు, మజీదులు, చర్చిల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఇన్‌స్పెక్టర్ పరుశురాం సూచించారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం పలు మతపెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతలు, సెక్యూరిటీ విషయంలో ఆయా మత పెద్దలు స్వయంగా నిర్వహించుకోవాలన్నారు. డీఐజే శ్రీనివాస్, ఎస్సైలు నరసింహ, ప్రభాకర్‌రెడ్డి, శ్రీకాంత్, మత పెద్దలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

మేడ్చల్: మండల టీఎస్ యూటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. యూనియన్ ఉపాధ్యాయులు మండలంలోని నూతన్‌కల్ పాఠశాలలో సమావేశం నిర్వహించి ఎన్నుకున్నారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా మదన్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డిల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అధ్యక్షుడిగా జనార్దన్, ఉపాధ్యక్షులుగా మల్కయ్య, అమృత, ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్, సహ కార్యదర్శులుగా చక్రధర్‌రావు, పెంటమ్మ, హిమబిందు, కోశాధికారిగా శేఖర్, అడిట్ కమిటీ కన్వీనర్‌గా ప్రభాకర్, జిల్లా ఆఫీస్ బేరర్‌గా నారాయణలను ఎన్నుకున్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

మౌలాలి : వినాయక్‌నగర్ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, ఎస్సై శ్రీనివాస్‌లు సైబర్ నేరాలపై బుధవారం అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ.. పోకిరీల బెడద రోజురోజుకు అధికమవుతుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. స్థానిక సమస్యలను తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఫిర్యాదు చేయాలని ఎస్సై శ్రీనివాస్ కోరారు.

కుటుంబాల సంఖ్య నమోదు కావాలి



సర్వేలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్

కులగణన సర్వేలో పాల్గొన్న కలెక్టర్ గౌతమ్

సాక్షి,సిటీబ్యూరో: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) పూర్తయ్యేనాటికి కచ్చితమైన కుటుంబాల సంఖ్య రావాలని మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా బుధవారం జిల్లాలోని రాంపల్లి దాయర, గోధుమకుంట, అంతాయిపల్లిలలో నిర్వహిస్తున్న సర్వేను జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) రాధికా గుప్తాతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సర్వే పూర్తయ్యేనాటికి కచ్చితమైన కుటుంబాల సంఖ్య రావాలని ఎంపీడీఓలను కలెక్టర్ ఆదేశించారు.

స్వచ్ఛందంగా వివరాల నమోదు..

ఇక్కడే నివాసం ఏర్పరచుకుని ఇతర జిల్లాలలో నివాసం ఉంటున్న వారు స్వచ్ఛందంగా ఎక్కడైన ఒక చోట మాత్రమే వారి వివరాలు నమోదయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

అవసరమైన చోట సిబ్బంది..

ఎన్యూమరేటర్లకు అవసరమైనచోట అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని నోడల్ అధికారులకు సూచించారు. సర్వే వివరాలను భద్రపరిచేందుకు అవసరమైన ఫైల్ ఫోల్డర్లు, బ్యాగులను ఎన్యుమరేటర్లకు అందించాలని సూచించారు.

ఇంటింటికి అతికించిన స్టిక్కర్ల పరిశీలన..

కుటుంబసభ్యులను అడిగే ప్రశ్నలకు సంబంధించిన వివరాలను కలెక్టర్ నేరుగా పర్యవేక్షించారు. సర్వేలో వివరాలను సేకరిస్తున్న ఎన్యుమరేటర్లకు కుటుంబ యజమానులు వారి ఆధార్, ఓటర్, అవసరమైన కార్డులను చూపించాలని కలెక్టర్ కోరారు. పర్యవేక్షణలో భాగంగా యజమానుల నుంచి వివరాలను నేరుగా అడిగి తెలుసుకున్న కలెక్టర్ ఆ ఇంటికి స్టిక్కర్ కూడా అతికించారు. జిల్లా ఎస్సీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ వినోద్‌కుమార్, కీసర ఎంపీడీఓ గీన్యానాయక్, నోడల్ ఆఫీసర్ సుకీర్తి, కీసర తహసీల్దారు అశోక్‌కుమార్, శామీర్‌పేట్ తహసీల్దారు యాదగిరిరెడ్డి, తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్ పాల్గొన్నారు.

శివార్లకు మెట్రోను విస్తరించాలి



మెట్రోరైల్ ఎండీతో బీజేపీ నేతలు

మేడ్చల్: నగర శివార్లలో ఉన్న మేడ్చల్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాలకు మెట్రో సేవలను విస్తరింపజేయాలని జిల్లా బీజేపీ నేతలు మెట్రో రైల్ ఎండీ ఎన్‌వీఎస్.రెడ్డి కోరారు. ఈ మేరకు జిల్లా అర్బన్, రూరల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు నాయకులు కలిసి నగరంలో మెట్రోరైల్ ఎండీని కలిసి వినతిపత్రం అందజేశారు. నగరంలోని జూబ్లీబస్‌స్టేషన్ నుంచి శామీర్‌పేట్ వరకు, ప్యారడైజ్ నుంచి మేడ్చల్ వరకు, మూసాపేట్ నుంచి దుండిగల్ వరకు మెట్రో ప్రాజెక్టును చేపట్టాలని కోరారు. రూరల్, అర్బన్ జిల్లా అధ్యక్షులు విక్రంరెడ్డి, మల్లారెడ్డి మాజీ అధ్యక్షుడు కాంతారావు నాయకులు గిరివర్ధన్‌రెడ్డి, సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మురుగు సమస్యకు పరిష్కారం



జెట్టింగ్ యంత్రాన్ని ప్రారంభిస్తున్న మేయర్ శాంతి

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో మురుగునీటి కాలువల్లో వ్యర్థాల నిల్వ ఉండకుండా జెట్టింగ్ యంత్రాన్ని బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మేయర్ శాంతి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వర్షం కురిసినప్పుడల్లా ఎక్కడికక్కడే నీరు నిలిచిపోయేదని, మ్యాన్‌హోల్స్‌లో పారిశుద్ధ్య కార్మికులే శుభ్రం చేసేవారని, జెట్టింగ్ యంత్రం సాయంతో మానవరహితంగా సమస్యను దూరం చేయొచ్చన్నారు. కమిషనర్ ప్రవీణ్ కుమార్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కార్పొరేటర్లు వేణు, పానుగంటి బాబు, నవీన్‌కుమార్, రోజా, శారద, నాగరాణివెంకటేష్‌గౌడ్, మేనేజర్ నగేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి కథనానికి స్పందించిన మున్సిపల్ కమిషనర్

సాక్షి ఎఫెక్ట్..

ఘట్‌కేసర్: సాక్షి దినపత్రికలో 6న ప్రచురితమైన 'పసల్ గోల్‌మాల్ ఐతే, బాధ్యత ఎవరిది' అనే కథనానికి ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ స్పందించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ కార్యాలయంలో వేతనం లేకుండా మున్సిపల్ కార్యాలయం అకౌంట్ సెక్షన్‌లో ఓ ప్రైవేటు వ్యక్తి విధులు నిర్వహిస్తున్నాడన్న విషయం తెలియలేదన్నారు. ప్రైవేటు వ్యక్తులు విధులు నిర్వహించడానికి అనుమతి ఇవ్వొద్దని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పోచారం: జోడిమెట్ల ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ ప్రదీప్ కుమార్ తెలిపారు. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జోడిమెట్ల క్రాస్‌రోడ్స్, అన్నానగర్, కాకతీయనగర్, డాక్టర్స్, అరుంధతి, స్వర్ణగిరి, వైష్ణవి కాలనీలతో పాటు చౌదరిగూడకు విద్యుత్ సరఫరా ఉండదని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

మేడ్చల్: అత్వెల్లి, బండమాదారం సబ్‌స్టేషన్ల పరిధిలో డబీల్‌పూర్ పరిధిలో ఉదయం10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, బర్మాజీగూడ పరిధిలో మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 4 గంటల వరకు, రాజబొల్లారం పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

'సర్వే పేరుతో ప్రభుత్వం కాలయాపన'



మాజీ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి

ఘట్‌కేసర్: కులగణన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త డ్రామాకు తెరలేపిందని మాజీ ఎంపీపీ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుదర్శన్‌రెడ్డి విమర్శించారు. ఘట్‌కేసర్‌లో బుధవారం ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేపట్టి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని, తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పేరుతో మోసం చేస్తోందన్నారు. ప్రస్తుత సంక్షేమ పథకాల పేరుతో కాలయాపన చేస్తోందని, ఈ సర్వేతో ప్రజలకు ఎటువంటి ప్రయోజనం దక్కదని అభిప్రాయపడ్డారు.

ఉద్యోగుల సంతాపం



కలెక్టరేట్‌లో నివాళులర్పిస్తున్న ఉద్యోగులు

సాక్షి, సిటీబ్యూరో: జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన జె.లలిత్‌మోహన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. అయనకు సంతాప సూచకంగా బుధవారం మేడ్చల్ కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో వివిధ శాఖల ఉద్యోగులు, సిబ్బంది 2 నిమిషాలు మౌనం పాటించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి, ఏఓ రామ్మోహన్ మాట్లాడుతూ.. రోడ్డుపై ప్రయాణించే క్రమంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించాలన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం



సన్మానిస్తున్న స్థానిక నాయకులు

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్‌ను కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ముత్యాలుయాదవ్, రాధాకృష్ణముదిరాజ్‌లు బుధవారం కలిసి అభినందించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పావనీజంగయ్య, కౌన్సిలర్ శశికళ, నాగజ్యోతి, పార్టీ మున్సిపల్ ఉపాధ్యక్షుడు నాగరాజ్, జంగయ్య, డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు, మైనారిటీ సెల్ అధ్యక్షుడు రహమాన్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శివప్రదీప్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, వెంకటేష్, ఆంజనేయులు, ఫరూక్, శ్రీనివాస్, రాజారత్నం, నర్సింగ్‌రావు, రవీందర్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి శ్రీ చైతన్య పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయులు రక్తదానం చేశారు. చైర్‌పర్సన్ ఝాన్సీలక్ష్మిబాయి జన్మదినం సందర్భంగా పాఠశాలలో రక్తదాన శిబిరాన్ని కొంపల్లి జోన్ ఏజీఎం జీవీ రమణారావు ప్రారంభించగా.. అనంతరం జోన్ పరిధిలోని ఉపాధ్యాయులు రక్తదానం చేశారు. ప్రిన్సిపాల్ రాజేష్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, ఆర్‌ఐ చక్రధర్, కో- ఆర్డినేటర్లు రవికుమార్, సీతారామరెడ్డి, డీన్ సోమేష్, అఖిల్, ప్రణదీప్, జోన్ పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల వలంటీర్‌ను కొనసాగించాలి

శామీర్‌పేట్: మూడుచింతలపల్లి మండలం, జగ్గంగూడ గ్రామంలోని ఎంపీపీఎస్ (మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల)లో విద్యా వలంటీర్‌ను కొనసాగించాలని బుధవారం మేడ్చల్ జిల్లా అడిషినల్ కలెక్టర్ రాధికాగుప్తాకు విద్యార్థుల తల్లిదండ్రులు వినతిపత్రం అందజేశారు. విద్యా వలంటీర్లను తొలగించాలని ఇటీవల జిల్లా, మండల అధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో జగ్గంగూడ ఎంపీపీఎస్‌లో విద్యావలంటీర్ లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యను పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్‌కు విన్నవించినట్లు వారు తెలిపారు. గ్రామస్తులు మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, నాగరాజు, సురేష్, మహేష్, చంద్రశేఖర్, రమేష్, దామోదర్, విలేజ్ ఆర్గనైజర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.